


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 5 పేజీలు



### త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా

# ముందస్తు ప్రణాళికలు సిద్ధం చెయ్యండి

### - డంపింగ్ యార్డ్‌ను, పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య ఎల్లారెడ్డి**

గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీరు, పారిశుధ్యం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై కలెక్టర్ ఆశిష్ సంఘ్వన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతీరోజూ నిరంతర నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన పక్షంలో బోర్లు ను మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు





నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతీ రోజూ నిర్వహించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని,డంపింగ్ యార్డ్ లో సిగ్రిగేషన్ షేడ్ లో విడివిడిగా సెగ్రిగేట్ చేయాలని తెలిపారు. 12 వార్డ్ లలోని చెత్తను 7 వాహనాల ద్వారా చెత్త సేకరణ చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ ఏ ,మహేష్ కుమార్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు వివరించారు. పారిశుధ్య సిబ్బంది వేతనాలు సక్రమంగా చెల్లించాలని, ఈ.పి.ఎఫ్., ఈఎస్ఐ చెల్లించాలని తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ, అమృత్.2 పథకం క్రింద చేపడుతున్న పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. లీకేజీలను సత్వరమే మూసివేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించి

(మిగతా 2లో)

### పంటల క్రయవిక్రయాలను

# నిశితంగా పర్యవేక్షించాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### - రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎర్రజొన్న, తెల్లజొన్న, పసుపు పంటల అమ్మకాలు ప్రారంభం అయినందున క్రయవిక్రయాలను నిశితంగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. పంట దిగుబడులను విక్రయించే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రేడర్లు, సీడ్ వ్యాపారులు మార్కెట్ రేటుకు అనుగుణంగా ధరను చెల్లిస్తూ, రైతుల వద్ద నుండి పంటను సేకరించేలా చూడాలన్నారు. జొన్న, పసుపు పంటల దిగుబడులు చేతికందుతున్న నేపథ్యంలో, గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు, ట్రేడర్లు, విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుత సీజన్ లో సాగు చేసిన జొన్న, పసుపు పంటల విస్తీర్ణం, పంట దిగుబడులు, ఎర్రజొన్న రైతులతో (మిగతా 2లో)



### బాధితులు పోలీస్ స్టేషన్‌కు వస్తే అహ్లాదకరమైన వాతావరణంలో

# వారికి న్యాయం జరుగుతుంది

### - ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి**

బాధితులు పోలీస్ స్టేషన్‌కు వస్తే అహ్లాదకరమైన వాతావరణంలో వారికి న్యాయం జరుగుతుంది మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామరెడ్డి జిల్లాలోని సదాశివనగర్ దేవునిపల్లి పోలీసు స్టేషన్ల నందు చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ పిల్లల ఆట స్థలములను గురువారం రోజున మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ ద్వారా ముఖ్యంగా కుటుంబ సమస్యల వలన,

(మిగతా 2లో)





# జీవన ఆధారమే జీవితాన్ని బలి తీసుకుంది

### - విద్యుత్‌షాక్‌తో ముగ్గురు మృతి

### - గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు







**సూర్య రెంజల్**

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం బోధన్ మండలం పెగడపల్లి శివారులో విద్యుత్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సాటపూర్ గ్రామానికి చెందిన వోర్సు గంగారం ( 45 ), భార్య బాలామణి (40), కొడుకు కిషన్ (22 ) వారు జీవన (మిగతా 2లో)



### గుండెపోటుతో 10వ తరగతి

# విద్యార్థిని మృతి



**సూర్యకామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీనిధి (14) అనే విద్యార్థిని గురువారం గుండెపోటుతో మృతి చెందింది. రామారెడ్డి మండలం సింగరాయి పల్లి గ్రామానికి చెందిన శ్రీనిధి కామారెడ్డిలో ఉంటూ చదువుకుంటుంది. ఉదయం పాఠశాలకు వెళ్తున్న క్రమంలో పాఠశాలకు సమీపంలో గుండెలో నొప్పిరావడంతో ఆమె స్పృహ కోల్పోయి కిందపడిపోయింది. పాఠశాల ఉపాధ్యాయుడు గమనించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఆమె నుంచి స్పందన రాకపోవడంతో మరో ఆస్పత్రికి తరలించారు.అక్కడ ఆమెకు సీపీఆర్ చేసిన ఫలితం లేకపోవడంతో విద్యార్థిని మృతి చెందినట్లు ధృవీకరించారు. ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని మృతి చెందడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

# పంటల క్రయవిక్రయాలను నిశితంగా పర్యవేక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయా కంపెనీల వ్యాపారులు కుదుర్చుకున్న ఒప్పందం, స్వేచ్ఛ విఫణిలో ఆయా పంటలకు లభిస్తున్న ధర, మార్కెట్ డిమాండ్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులతో కుదుర్చుకున్న బైబ్యాక్ ఒప్పందానికి కట్టుబడి తెల్లజొన్న, ఎర్రజొన్న కొనుగోళ్లు జరగాలని, రైతులు బయట మార్కెట్లో ఎక్కువ ధరకు ఇతర ట్రేడర్లకు పంట అమ్ముకోవాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ సీడ్ వ్యాపారులకు సూచించారు. మార్చి నెల 15వ తేదీ వరకు మార్కెట్ కు జొన్న, పసుపు పంట దిగుబడులు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సాఫీగా క్రయవిక్రయాలు జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పసుపు పంటను బాగా ఆరబెట్టి తీసుకుని వచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, తద్వారా పూర్తిస్థాయిలో వారు మార్కెట్ డిమాండ్ మేరకు ధర పొందవచ్చని అన్నారు. తేమ శాతం కారణంగా రైతులు నష్టపోకూడదని సూచించారు. మార్కెట్ యార్డుకు పసుపు నిల్వలను రైతులు తీసుకువచ్చిన వెంటనే జాప్యానికి తావులేకుండా వెంటదివెంట తూకం జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. డైరెక్ట్ పర్చేస్ సెంటర్ ల ద్వారా రైతులు పంటలు విక్రయించేలా చూడాలన్నారు. క్రయవిక్రయాలకు సంబంధించి ఇది ఎంతో కీలక సమయం అయినందున జాగరూకతతో విధులు నిర్వర్తించాలని, ఏ దశలోనూ రైతులు నష్టపోకుండా, ఇబ్బందులకు గురికాకుండా అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయాన్ని పెంపొందించుకుని పంటల క్రయవిక్రయాలు సాఫీగా జరిగేలా చొరవ చూపాలన్నారు. పంట విక్రయించిన రైతులకు వెంటవెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఎక్కడ కూడా వ్యాపారులు కూడబలుక్కుని ధర తగ్గించారనే ఫిర్యాదులు రాకూడదని, మార్కెట్ డిమాండ్ ను అనుసరిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో ట్రేడర్లు ధర చెల్లిస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలని అన్నారు. రైతులను మోసగించే చర్యలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, ఏ.డీ.ఏలు, ఏ.ఓలు, పసుపు ట్రేడర్లు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

సూర్య,భీమ్‌గల్: 01

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని రాష్ట్ర సహకార సంఘం చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు.పట్టణంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సుమారు 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటి తారీఖున జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని రాష్ట్రంలో త్వరలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు.గత పది సంవత్సర కాలంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ నిరుద్యోగులను,పట్టభద్రులను పట్టించుకోలేదని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేదని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పది సంవత్సరల కాలంలో ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ పరం చేసి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా చేసిందని అన్నారు.ప్రతి ఒక్క పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్,జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగేంద్ర బాబు,డిసిసి డెలిగేట్,కుంట రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు అనంత రావు,గోపాల్ నాయక్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కల్పన, సీనియర్ నాయకులు బోజగౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీల నిర్వహణకు నిధులు విడుదల చేయాలి

### -కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

### -ప్రత్యేక అధికారికి కార్యదర్శులు వినతి

సూర్య,లింగంపేట్



గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మండల పంచాయతీ కార్యదర్శులు గురువారం మండల ప్రత్యేక అధికారి సురేందర్ కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు అశ్వక్ మాట్లాడుతూ గత సంవత్సరం 2024 ఫిబ్రవరి పాలక వర్గం కాలపరిమితి ముగిసిన నుండి గ్రామపంచాయతీల రోజు వారి నిర్వహణ పారిశుధ్యం,ట్రాక్టర్ కు డీజిల్,బోరు మోటర్ల మరమ్మతులు,వీది దీపాలు,నీటి నిర్వహణ, ఇతరత్రా నిర్వహణలకు షాపులు నుండి సామాను బాధ్యతగా ఉద్దేరతెచ్చి పంచాయతీల నిర్వహణ కొనసాగిస్తున్నామని అన్నారు.వేసవి రాకముందే ఎండలు తీవ్ర ప్రభావం చూపుతున్నందున త్రాగునీటి కోసం పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కోరారు. షాపుల వారికి ఇచ్చిన చెక్కులు ఆగస్టు నుంచి విడుదల కాకపోవడం వలన వారికి డబ్బులు చెల్లించలేక పోవడంతో గ్రామ పంచాయతీల నిర్వహణ అవసరాలకు వారు సామాగ్రి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగునీటి సమస్యలు ఎదురు కాకుండా చూడాలంటే ఈ నెలాఖరు వరకు వారి చెల్లింపులు చేయాలని లేనిపక్షంలో ఉద్దెర అడగరాదని షాపు వారు తేల్చి చెప్పారని పేర్కొన్నారు.ఆగస్టు నుండి పెండింగ్లో ఉన్న ఐఎఫ్ఎంఎస్ నిధుల చెక్కులను చెల్లించాలని తెలిపారు.గ్రామ పంచాయతీల సాధారణ నిధులు ట్రెజరీకి అనుసంధానం లేకుండా నేరుగా చెల్లింపులు జరుపుటకు అవకాశం కల్పించాలని కోరారు.షాపులవారు ఉద్దెర ఇవ్వకపోతే గ్రామ పంచాయతీల నిర్వహణ చేయలేక పోతామని అన్నారు.వెంటనే ప్రభుత్వ స్పందించి పంచాయతీలకు నిధులు విడుదల చేస్తూ, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఉపాధ్యక్షురాలు ఫరీదా బేగం,ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి,కోశాధికారి సంతోష్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రసన్న హరికృష్ణ తరపున గడప కు ప్రచారం

### - బీఎస్పీ నాయకులు మర్లు సాయి బాబు, కుశలకంటి సాయిలు.

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మున్సిపల్. కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తరపున. బీఎస్పీ నాయకులు గడపగడపకు ప్రచారం.చేసినట్లు బహుజన్ సమాజ్ పార్టీ ఎల్లారెడ్డి.పట్టణ కమిటీ .అధ్యక్షులు మార్లు సాయిబాబు , ఉపాధ్యక్షులు కుశలకంటి సాయిలు తెలిపారు గురువారం వారు మాట్లాడుతూ.. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల బీఎస్పీ పార్టీ బలపరిచిన.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "ప్రసన్న హరికృష్ణ కు సీరియల్ నెంబర్.3 మొదటి 1 ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని కోరారు.. ప్రసన్న హరికృష్ణ విద్యావేత్తగా , సామాజిక వేత్తగా, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.. ఎంతో మంది పేద విద్యార్థులకు తన విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందిస్తున్నారని తెలిపారు.. శాసనమండలిలో పట్టభద్రుల తరపున గళం వినిపించడమే గాక, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రసన్న హరికృష్ణ కృషి చేస్తారని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ నోటిఫికేషన్స్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు..రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు అనంతరం భోజన సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు కుసలకంటి సాయిలు మాట్లాడుతూవిద్యార్థులు, నిరుద్యోగుల పట్ల అంకితభావంతో పని చేస్తున్నారని .ఈ నెల 27 వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ బలపరిచిన. అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కి సీరియల్ నెంబర్ 3 మొదటి. 1.ప్రాధాన్యత ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని పట్టభద్రులకు ,బహుజన సమాజ్ పార్టీ ఎల్లారెడ్డి పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు.కుసుల కంటి సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

# బాధితులు పోలీస్ స్టేషన్‌కు వస్తే అహ్లాదకరమైన వాతావరణంలో వారికి న్యాయంజరుగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత ఇతర భాధాకరమైన పరిస్థితులలో ఎవరైనా పోలీసు స్టేషన్‌ను సందర్శించినప్పుడు వారి పిల్లలు అక్కడ ఎలాంటి జంకు లేకుండా సంతోషముగా, ఆహ్లాదకరముగా ఆడుకునేల ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ పిల్లలు ఇష్టపడే బొమ్మలు, సీటింగ్ మరియు పిల్లలు ఇష్టంగా ఆడుకునే వస్తువులు ఉంటాయి. ఇప్పటి వరకు కామారెడ్డి జిల్లాలోని (8) పోలీసు స్టేషన్ లలో ఈ చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ ప్రత్యేక స్తలాలను ఏర్పాటు చేయడం జరిగింది. కామారెడ్డి సబ్ డివిజన్ పరిదిలోని కామారెడ్డి, దేవునిపల్లి, భిక్కనూర్ పోలీసు స్టేషన్ లలో, ఎల్లారెడ్డి సబ్ డివిజన్ లోని ఎల్లారెడ్డి, సదాశివనగర్, గాంధారి పోలీసు స్టేషన్ లలో అదేవిధముగా బాన్సువాడ సబ్ డివిజన్ పరిదిలోని బాన్సువాడ, బిచ్కుంద పోలీసు స్టేషన్ లలో చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ ప్రత్యేక స్తలాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధముగా జిల్లాలోని (23) పోలీసు స్టేషన్ లలో ఈ చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ (పిల్లల ఆట స్థలములను) ఏర్పాటుచేయడం జరుగుతుంది. చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ ద్వారా జిల్లాలో మంచి పోలీసింగ్ సేవలు అంధించే విధముగా రూపకల్పన చేసిన జిల్లా యస్పి సింధు శర్మ గారిని మరియు ఇందులో సహాయ సహకారాలు అంధిస్తున్న జిల్లా పోలీసు అధికారులను మల్టీ జోన్-1 ఐజిపి గారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కామారెడ్డి ఎస్పీ చైతన్య రెడ్డి అడిషనల్ ఎస్పీ కే నరసింహారెడ్డి సంబంధిత సీఐలు ఇతర ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాలికలు సిద్ధం చెయ్యండి.

(మొదటి పేజీ తరువాయి)

సంరక్షించాలని తెలిపారు.అనంతరం డి.ఆర్.సి.సి. కేంద్రం, సెగ్రిగేశన్ షేడ్ లను కలెక్టర్ పరిశీలించారు. కంపోస్టు ఎరువును వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ను కలెక్టర్ సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల చదువు, వార్షిక పరీక్షల సన్నద్ధత, భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఉత్తర్ణత శాతం వివరాలు అడిగారు. ఈ సంవత్సరం కూడా వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలని తెలిపారు. వచ్చే సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించాలని పలు సూచనలు చేశారు విద్యార్థులతో శానిటేషన్ పోస్టర్ ను , మాథ్స్ , ఫిజికల్ సైన్స్ కు సంబంధించిన వాటిపై విద్యార్థినిలను అడిగి బోర్డుపై జవాబు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ రమేష్, తహసీల్దార్ అల్లం మహేందర్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీఓ అతినరపు ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులు, వినోద్ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ఉపాద్యాయినీలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జీవన ఆధారమే జీవితాన్ని బలి తీసుకుంది

(మొదటి పేజీ తరువాయి)

ఆధారమైనటువంటి వేట కొరకు వెళ్లిన సమయంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గత రెండు రోజుల నుండి వారి వృత్తి అయినటువంటి పందులను పట్టుకునే క్రమంలోనే భాగంగా, గురువారం ఉదయం కూడా ముగ్గురు కలిసి పెగడపల్లి శివారులో ఉన్నటువంటి పందులను పట్టుకునేందుకై వెళ్లడంతో, అక్కడ పడి ఉన్నటువంటి విద్యుత్ తీగ తగలంతోనే ముగ్గురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారని గ్రామస్తులు పేర్కొన్నారు. జీవిత ఆధారం కోసమే పందులను పట్టుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న వారి జీవితాలను బలి తీసుకుందని వాపోయారు. గ్రామంలో ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన పీసీసీ అధ్యక్షుడు

సూర్య మాక్లూర్



మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామానికీ చెందిన గంగాధర్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్నందున పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయనను గురువారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మనల మోహన్ రెడ్డీ,నూడ చైర్మెన్ కేశ వేణు,గడుగు గంగాధర్,మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,విండో చైర్మెన్ భూరోల్ల అశోక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,మాజీ విండో చైర్మెన్ దయాకర్ రావు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మద్దతు ప్రకటించిన ఎమ్మెల్సీ ని గెలిపించండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై అశోక్ కుమార్ గారికి సిపిఎం మద్దతు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహి ంచడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికల్లో టీచర్ గా పనిచేసి



రిటైర్మెంట్ అయిన నిరాడంబరంగా జీవిస్తున్న వై అశోక్ కుమార్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం మిగతా ఇద్దరు అభ్యర్థులు కూడా ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి మరొకరు ప్రవేట్ విద్యాసంస్థల అధిపతి వీరు వీరి ప్రయోజనాల కోసం వ్యాపారాల కోసం వస్తున్నారు తప్ప ప్రభుత్వ విద్యా విధానం పక ధ్బందీగా అమలు కోసం ఉద్యమించేందుకు కాదన్నారు కాబట్టి నిజాయితీగా ఉండే అశోక్ కుమార్ గారిని గెలిపిస్తే ఓటు వేసిన మనకు విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మూతి రామ్ నాయక్ కొత్త నరసింహులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ర్యాలీ

**సూర్య బోధన్**

హైందవి స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం రాకాసిపేట్‌లోని హనుమాన్ మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహంతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో శివాజీ విగ్రహం వద్ద సభా వేదిక ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య వక్త రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్ర వెంకట శివకుమార్,



ముఖ్యఅతిథిగా బోధన్ ఏక చక్ర పుర ఎఫ్‌పిసిఎల్ చైర్మన్ చిరివేని పుష్ప పాల్గొన్నారు. ముందుగా హనుమాన్ మందిరం వద్ద అతిధులచే, బిజెపి రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డిచే పూజలు నిర్వహించి శోభాయాత్రను బోధన్ వాహిని, జిల్లా ఉపాధ్యక్షులు పులి సాయిలు ఆధ్వర్యంలో ప్రారంభించారు.యాత్రలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వక్త వెంకట శివకుమార్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం శివాజీ మహారాజ్ ఎంతో చేశారని నేటి యువత శివాజీ ఆశయాలకు అనుకూలంగా నడవాలని కోరారు. కార్యక్రమంలో హిందూ బంధువులు, అధిక సంఖ్యలో యువత, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో డైరెక్ట్ పర్సెసింగ్ సెంటర్ ప్రారంభం

**సూర్య - మోపాల్**

పసుపు రైతుల ఆందోళనతో దిగివచ్చిన అధికారులు, నిజామాబాదు మార్కెట్ యార్డులో డైరెక్ట్ పర్సెసింగ్ సెంటర్ (డీపీసీ) ప్రారంభమైంది. వ్యాపారులు మార్కెటింగ్ అధికారులు, పాలక వర్గం కుమ్మక్కాయ్ గిట్టు బాటు ధర రాకుండా చేస్తున్నారని, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం చేస్తున్నారని పసుపు రైతులు ధర్నా చేపట్టిన సంగతి తెలిసిందే పసుపు కొనుగోళ్లు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా డైరెక్ట్ పర్సెసింగ్ సెంటర్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదని



అధికారులను నిలదీసిన విషయం తెలిసిందే, రైతుల ధర్నా నేపథ్యంములో నిజామాబాదు మార్కెట్ కమిటీ హుటా హుటున స్పందించి ంది. బుధవారం మార్కెట్ యార్డ్ లో (డీపీసీ)ని ప్రారంభించారు. రైతులు పసుపు కొమ్ములను బాగా ఎండబెట్టి, చెత్త చెదారం లేకుండా తీసుకొస్తే ఎలాంటి కమిషన్ లేకుండా నేరుగా రైతు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని మార్కెట్ అధికారులు తెలిపారు.

# బస్వాపూర్ లో ఘనంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాధవానంద స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రతిష్టాపన కార్యక్రమాలు వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛాల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్దా లింగం, సభ్యులు బాలా గౌడ్, గౌరీగారి రాజిరెడ్డి,మల్లేశం గ్రామస్తులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుకోలు పార్టీ

**సూర్య బాల్కొండ:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ నందు జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు విడుకోలు పార్టీ ఇవ్వడం జరిగినది ప్రిన్సిపాల్ రజియుద్దీన్ అస్లాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని వ్యసనాలకు దూరంగా ఉండాలని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగినది క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తులో మంచి ఉన్నంత స్థానాలకి ఎదగాలని ఆశించడం జరిగినది అనంతరం విద్యార్థులకు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎంఈఓ రాజేశ్వర్ అలాగే ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ సార్, కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన

**సూర్య కామారెడ్డి**

తేది ఈనెల 20నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం స్థానిక ZPHS స్కూల్ రెడ్డిపేట్ గ్రామం , నందు గురువారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 1.క్రిప్ట్ కరెన్సీ / బిట్ కాయిన్ ఫ్రాడ్ 2. పిరమిడ్ /మల్టి లెవల్ మార్కెటింగ్ ఫ్రాడ్ 3. జంపుడ్ డిపాజిట్ ఫ్రాడ్ 4.డిజిటల్ అరెస్ట్ 5. ఫైళ్లు 6. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్ 7.ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు 8. డైల్ 1930 ప్రాముఖ్యత 9. గోల్డెన్ అవర్ ప్రాముక్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్, షి టీమ్ అధికారులు మరియు స్కూల్ అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**సూర్య- బిక్కనూర్**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మధుమేహం, రక్తపోటు, నోటి క్యాన్సర్ ఇతర వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇంచార్జ్



మండల వైద్యురాలు దివ్య చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన వారికి 40 రోజులలోపు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. నిర్ధారణ పరీక్షలలో ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసే 100% పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్‌ఎంలు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు

# నేడే ప్లేస్ మెంట్ డ్రైవ్

**సూర్య మోపాల్**

నిజామాబాదు గిరిరాజ్ ప్రభుత్వ, డిగ్రీ కళాశాలలో ఈ నెల 21,ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కేరిర్ గైడెన్స్ విభాగల ఆధ్వర్యంలో డ్రైవ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మ్యాజిక్బస్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో ఉదయం 9.30గంటలకు కళాశాల అడిటోరియంలో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం చేపడుతున్న ఈ డ్రైవ్ లో డిగ్రీ పూర్తి చేసిన ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు అ ర్హులని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం చెరవాణి 9059344379 నెంబర్ కు సంప్రదించగలరని తెలిపారు.

# రాజంపేట పి ఎచ్ సి లో అమ్మ ఒడి కార్యక్రమం

**సూర్య రాజంపేట**

రాజంపేట పి ఎస్ సి లో గురు వారము అమ్మ ఒడి కార్యక్రమం మూడవ కాన్పు చెకప్ నిర్వహి ంచినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు వైద్య పరీక్షలు




నిర్వహించి మందులు అందజేసినట్లు పేర్కొన్నారు. గర్భిణులు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, ఐశ్వర్య, సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ఎ ఎన్ యమ్, ఆశ కార్యకర్తలు గర్భిణీలు ఉన్నారు..

# కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుక

**సూర్య రెంజల్**

తెలంగాణ ఆదర్శ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని కళాశాలలో ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్ ఆధ్వర్యంలో వీడుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండవ సంవత్సరం పూర్తి చేసుకునేందుకై పరీక్షలు రాసేందుకు వెళుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్ పరీక్షలులో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని, భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలను పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్ ,కిషోర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# మా పాఠశాలకు పిఈటి వచ్చిందోయ్...

## - సంబరపడుతున్న బిచ్కుంద విద్యార్థులు ఆటపాటలతో సందడిగా మారిన పాఠశాల

## - 18 ఏళ్లకు పాఠశాలకు పిఈటి పోస్ట్ మంజూరు

**సూర్య బిచ్కుంద**

విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలంటూ ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరొకవైపు రాష్ట్ర ఉన్నత అధికారులు వెల్లడిస్తున్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. మరికొన్ని చోట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు ఉన్నప్పటికీ అక్కడ క్రీడా మైదానం లేక క్రీడలపై ఉత్సహం ఉన్నప్పటికీ విద్యార్థులకు ఆశ నెరవేరడం లేదు . పాలకులు, అధికారులు విద్యార్థుల సమస్యను పరిష్కరించడంలో విఫ్లమవుతున్నారు.. దీనివల్ల గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడలపై ఎంతో ఆసక్తి ఉన్నప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయుడు లేక క్రీడలకు దూరం అవుతున్నారు.

### 18 ఏళ్ల తర్వాత బిచ్కుందకు పిఈటి

కామారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతమైన జూకల్ నియోజకవర్గంలోని బిచ్కుంద ఉన్నత పాఠశాలలో 18 ఏళ్లుగా పి ఈ టి లేక ఆ పాఠశాల విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించింది. దీంట్లో భాగంగా 18 ఏళ్లకు బిచ్కుంద ఉన్నత పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకున్నారు. బిచ్కుంద ఉన్నత పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ విద్యార్థులను, క్రీడారంగంలో రాణించడానికి తన వంతుగా ప్రయత్నం సాగిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయ లేక క్రీడలకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం సంబరపడిపోతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి క్రీడల్లో ఎలా రాణించాలి దానిపై శిక్షణ ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో వ్యాయామం చేస్తున్నారు. వ్యాయామం వల్ల మానసిక గా విద్యార్థిని విద్యార్థులు ఎదుగుతారని దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాయాయంలో శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజు ఒక్కొక్క అంశంపై విద్యార్థులకు వ్యాయాయంలో






శిక్షణ ఇవ్వడం పట్ల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఈ వ్యాయాయంలో పాల్గొంటున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ సరిహద్దు ప్రాంతమైన బిచ్కుంద ఉన్నత పాఠశాలలో పిల్లలకు ఒక్కొక్క రంగంపై ఒక్కొక్క రోజు శిక్షణ ఇస్తూ వారికి ఆ రంగంలో రాణించడానికి తన వంతుగా ప్రయత్నం సాగిస్తూ సఫలమైతున్నారు. కరాటే, కబడ్డీ, కోకో, పరుగు పందెం, వ్యాయామం, లో శిక్షణ ఇస్తూ విద్యార్థిని విద్యార్థులను రాబోయే కాలంలో ఓ మంచి క్రీడాకారులుగా మార్చడానికి మహేష్ తన వంతుగా కృషి చేయడం విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. 18 ఏళ్ల తర్వాత బిచ్కుంద ఉన్నత పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు రావడంతో ఆ పాఠశాలకే కొత్త అందం వచ్చింది. పాఠశాలకు ఎందుకు పోదాం? అనుకున్న విద్యార్థిని విద్యార్థులు ఇప్పుడు పాఠశాలకు కచ్చితంగా వెళ్దాం.. అంటున్నారు. కారణం ఏమంటే పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు ప్రోత్సహించడం వల్ల విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు గైర్హాజర్ కాకుండా వస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ యువకుడు కావడం వల్ల తనలో ఉన్న ప్రతిభను పిల్లల్లో తీసుకురావాలని తపనతో చేస్తున్న కృషి విద్యార్థుల్లో ఇప్పుడిప్పుడే బయటపడుతుంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లలకు ఒక్కొక్క క్రీడాలపై ఒక్కొక్క రోజు శిక్షణ ఇవ్వడం, మానసిక ఉల్లాసం కోసం వ్యాయామం చేయించడం లాంటి చేయడం వల్ల విద్యార్థులు ఎంతో ఆసక్తితో వీటిలో పాల్గొంటూ ప్రతిరోజు పాఠశాలకు హాజరవుతున్నారు. దీనికి కారణం కేవలం ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు తమ పాఠశాలకు రావడం, క్రీడల్లో వారిని రాణించటం దీనికి మంచి ఉదాహరణ. వ్యాయామ ఉపాధ్యాయుడు ముఖ్యంగా క్రీడలు విద్యార్థులు ఆడుకోవడానికి కావలసిన క్రీడ మైదానాన్ని ముందుగా శుభ్రంగా చేయించారు. గతంలో వ్యాయామ ఉపాధ్యాయులు లేక క్రీడా మైదానం చెత్త చెదారాలతో నిండిపోయింది. ఇప్పుడు నూతనంగా పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు రావడం పట్ల ఆయన కృషి ఫలితంగా మైదానం శుభ్రంగా మార్చారు. ఎప్పుడు ఎప్పుడు తమ వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ వచ్చి తమకు వ్యాయామం, క్రీడలు నిర్వహిస్తానని విద్యార్థులందరూ ఎంతో ఆసక్తితో ఉంటున్నారు . వారి ఆసక్తికి అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ చేస్తున్న కృషి అభినందనీయం.

**విద్యార్థులు క్రీడారంగంపై ఆసక్తి కలిగే విధంగా చూస్తా**

**- వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్**

నూతనంగా 18 ఏళ్ల తర్వాత జూకల్ నియోజకవర్గం బిచ్కుంద ఉన్నత పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులకు బాధ్యతలు చేపట్టిన మహేష్ అనే ఉపాధ్యాయిని తో మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధి ముచ్చటించింది. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించడానికి తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు. ఇప్పటికే పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వ్యాయామం, క్రీడల పట్ల మంచి ఆసక్తి చూపుతున్నారని మహేష్ వెల్లడించారు. సరిహద్దు ప్రాంతమైన బిచ్కుంద ఉన్నత పాఠశాలల నుంచి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి లో క్రీడల్లో రాణించే విధంగా తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఇప్పుడిప్పుడే ఒకొక విద్యార్థికి ఏ క్రీడలు అంటే ఇష్టము తెలుసుకోవడం జరుగుతుందని ఆ క్రీడల్లో వారిని రాణించడానికి తన ప్రయత్నం చేసి కామారెడ్డి జిల్లాలోని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్ వెల్లడించారు..

## దక్షిణ ప్రాంగణాన్ని సందర్శించిన ఉన్నత విద్యా మండలి చైర్మన్

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణాన్ని గురువారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దక్షిణ ప్రాంగణంలో నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు దక్షిణ ప్రాంగణంలోని కెమిస్ట్రీ విభాగం ల్యాబ్ ను పరిశీలించారు. ల్యాబ్ లో ఉన్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కావలసిన సదుపాయాలను విద్యార్థులకు కల్పించాలని యూనివర్సిటీ అధికారులకు ఆదేశించారు. అలాగే కెమిస్ట్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఫార్మా కంపెనీలలో ఇంటర్నర్షిప్ ఇప్పించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సునీత, డాక్టర్ నిరంజన్, శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుతో అన్ని రకాలుగా కేసులను చేదించవచ్చు

**- మల్టీ జోన్ ఐ జి చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి**



కెమెరా సీసీ కెమెరాలు ఏర్పాటు తో నేరాలను నియంత్రించవచ్చని మల్టీ జోనల్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన రామాయణ కంట్రోల్ రూమ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు పట్టణంలోని పలువురు దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలుగా ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. సీసీ కెమెరాలు ఎంతో ఎక్కువగా ఉంటే పట్టణమంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా క్షణాలలోనే చేదించవచ్చున్నారు. అనంతరం మరో దాతలను ఐ జి చంద్రశేఖర్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎస్పీ సింధు శర్మ,ఎ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి రూరల్ సిఐ రామన్ ఎస్ ఐ లు పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఇతర అన్ని విభాగాలకు సంబంధించిన పోలీసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఐజి రాక సందర్భంగా పోలీసులు పట్టణంలో గట్టి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కవిత పై - ఎంపీ అరవింద్ సంచలన వాఖ్యలు.

**సూర్య మోపాల్**

తాను కల్వకుంట్ల కవితలా తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీని ఆదర్శంగా తీసుకొని రాజకీయానికి వచ్చానని.. కానీ, తన రాజకీయ గురువు మాత్రం తండ్రి అని స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకం కలిగేలా చేయడం బీజేపీ పని అయితే.. నమ్మించి మోసం చేయడం కేసీఆర్ కుటుంబం పని అని విమర్శించారు.

## మార్కెట్ యార్డ్ ను ఆకస్మికంగా సందర్శించిన పసుపు బోర్డు చేర్మెన్ చైర్మన్ పల్లె గంగారెడ్డి

**సూర్య ఇందూర్**

నిజాంబాద్ నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ఆకస్మికంగా సందర్శించడం జరిగింది గత రెండు మూడు రోజుల నుంచి మార్కెట్ యార్డులో జరుగుతున్న గందరగోళ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చైర్మన్ పల్లే గంగారెడ్డి సందర్శించానని తెలిపారు చైర్మన్ ముప్పగంగారెడ్డి తో కలిసి పసుపు యార్డు పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం కలిగించిన సహించేది లేదన్నారు కమిషన్ ఏజెంట్లు వ్యాపారస్తులు రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు కాసేపు రైతులతో కలిసి ముచ్చటించారు పసుపు కొనుగోలు కేంద్రాలను సందర్శించారు పచ్చి పసుపును మార్కెట్ యార్డుకు తీసుకురావద్దని రైతులను కోరారు మార్కెట్ అధికారులు యాడ్ కు వచ్చే పసుపు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు వ్యాపారస్తులు సిండికేట్ కాకుండా రైతులకు లాభపేక్షంగా నడుచుకోవాలని పచ్చి పసుపును వ్యాపారస్తులు కోనుగోలు చేస్తే మార్కెట్ కమిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు పసుపు క్రయ విక్రయల గురించి తెలుసుకున్నారు పసుపు కుప్పలను సందర్శించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి మార్కెట్ కమిటీ సెక్రటరీ అపర్ణ డైరెక్టర్ మల్లేష్ వ్యాపారస్తులు మాస్టర్ శంకర్ లాబిశెట్టి శ్రీనివాస్ సెల్లార్ కమిటీ అధ్యక్షులు దేవేందర్, తారక్ వేణుగోపాల్ తొగర నారాయణ బిజెపి నాయకులు గంగోని గంగాధర్ గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమాచార కేంద్రాలు ఏర్పాటు

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంతో పాటు నాగేపూర్ గ్రామంలో వైఆర్జి కేర్ సి ఎల్ డబ్ల్యూ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రామ సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని క్లస్టర్ లింక్ వర్కర్ వడ్డె రవి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 100 గ్రామాలలో ఆర్గనైజేషన్ పనిచేయడం జరుగుతుందని రిస్కు ఎక్కువగా ఉన్న గ్రామాన్ని ఎన్నుకొని రిస్కును తగ్గించడానికి పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఐదు గ్రామాలలో విఐపి పోస్టల్ రూమ్ ఏర్పాటుతో పాటు గ్రామ పెద్ద మనుషుల సహకారంతో కండోమ్ బాక్సులు ఏర్పాటు చేశామని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి హెచ్ఐవి టీవీ ఎస్టిఐ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. డిఆర్పి సుధాకర్, సూపర్వైజర్ రజిత యాదవ్ సహకారంతో త్వరలో మూడు గ్రామాలలో చలివేంద్రములు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు హెచ్ఐవి టీవీ ఎస్టిఐ సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి, సుప్రియ, ఆశ వర్కర్ అనురాధ పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలి..

**- రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్..**

**సూర్య. బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘములో గురువారం రోజు రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిన విధంగా ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ లేదని తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలను నాయకులకు కార్యకర్తలకు తెలియజేశాడు ఆయన వెంట పోచారం భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రఘు, విజయ్ ప్రకాష్, నాయకులు సానేపు గంగారం, శశికాంత్, యామ రాములు ఉన్నారు.

# ఇటుక బట్టీల్లో బాల కార్మికులు పట్టించుకొని అధికారులు

**సూర్య బాల్కొండ:**
ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల కార్మికులు పట్టించుకోని అధికారులు ఇటుకబట్టి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలి. సిపిఐ డిమాండ్. బాల్కొండ మండలంలోని వివిధ గ్రామాల్లో అనుమతులు లేకుండా నడిపిస్తున్న ఇటుక బట్టి యజమానులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలనీ భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ డివిజన్ కమిటీ నాయకులు.. సోమా శ్రీను. మాదరి నరేష్. దుర్గం రాజేందర్ గురువారం రోజు బాల్కొండ మండలం లోని డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం సిపిఐ




నాయకులు మాట్లాడుతూ.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు. అన్ని రకాల సంక్షమా పతకాలు అందిస్తుంటే బాల్కొండ మండలం. బస్స పూర్. ఇత్వర్ పెట్. శ్రీరాంసాగర్ ఆయకట్టు కింది భాగం లో.కొంతమంది రైతులకు చెందిన భూములను అద్దెకు తీసుకుని ఇటుక బట్టి పరిశ్రమాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని. ఆ భూములు ఎవరివో విచారణ జరిపి.భూ యజమానులకు ప్రభుత్వ ఉచిత సంక్షేమ పతకాలు అందకుండా చూడాలని. అనుమతులు లేకుండా. బాల కార్మికులతో పని చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.ఉచిత పతకాలకు గండి కొట్టె భూ యజమానులకు తక్షణమే నోటీసులు జారీ చేసి.ఇటుక బట్టి యజమానులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుని.మండలం లోని అధికారులు స్పందించకుంటే. దీనిపై కలెక్టర్ కు కూడా పిర్యాదు చేస్తామన్నారు.

## డిల్లీ బీజేపీ ప్రభుత్వ ప్రమాణస్వీకారం సందర్భంగా న్యాయవాదుల సంబరాలు

**సూర్య ఇందూర్**



లిదేశ రాజధాని ఢిల్లీలో భాజపా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా లీగల్ సెల్ మరియు న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కోర్టు చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న ప్రగతి పథకాలు ప్రజలకు చేరువవతున్న తీరుకు స్పందించిన ప్రజలు భాజపా కు అధికారం అప్పగిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు భాజపా నాయకత్వంలో ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయని జగన్ పేర్కొన్నారు.దేశానికి నూతన జవసత్వాలు అందించి ప్రగతి పథకాలకు నూతన ఒరవడిని మోడీ తీర్చిదిద్దారని అభివర్ణించారు. ఢిల్లీలో భాజపా ప్రభుత్వ ఏర్పాటుకు అండదండలు అందించిన ప్రజలకు జగన్ అభివాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎర్రం విగ్నేష్ ,మానిక్ రాజు,బిట్ల రవి,వసంత్ రావు,పిల్లి శ్రీకాంత్,విఘ్నేష్ సతీష్ నాగ్ అంజలి,జయప్రకాష్ లోయ, రాజు కిషన్ రావు ,విక్రమ్ మొహమ్మద్ ఖాసిం కిరణ్ శ్రీమాన్, తదితరులు పాల్గొన్నారు

## చేపల వేటకు వెళ్లి జాలరి మృతి

**సూర్య బాల్కొండ**



ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన జాలరి బట్టు నడిపి రాజన్న %బా/శీ%, నర్సింలు వయసు :60 సంవత్సరాలు కులం :గుండ్ల వృత్తి:చేపలు పట్టుట, చేపల వేటకు వెళ్లి మృతి చెందడు పోలీస్ లు తెలిపిన వివరాల ఇలా వున్నాయి19.02.2025 వేంపల్లి గ్రామము ముప్కల్ మండలం అను వ్యక్తి ఈ రోజు సాయంత్రం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోని బ్యాక్ వాటర్ బస్సాపూర్ శివారులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు తేప్ప నీటిలో బోర్లపడి తను వేసే వాలా చేతికి మరియు శరీరానికి బాగలకి చుట్టుకుని ఊపిరి ఆడక మృతి చెందడం జరిగింది 20.02.2025 రోజున ఇట్టి విషయాన్ని బాల్కొండ పిఎస్ నందు కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్ట్ మార్ట్ కొరకు ఆర్మూర్ ప్రభుత్వ హాస్పిటల్ తరలించి దర్యాప్తు చేయనైనది పోలీస్ వారు తెలిపారు.

## నర్సరీను పరిశీలించిన ఎంపీడిఓ నరేష్

**సూర్య లింగంపేట్**



నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలని ఎంపీడిఓ నరేష్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామాన్ని సందర్శిం చారు.నర్సరీలో పెట్టిన మొక్కలను పర్శిలించారు.ఎండలు తీవ్రమైతున్నందున ప్రతి మొక్కను కాపాడాలని నిర్వహకులకు సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి,క్షేత్ర సహాయకులు సాయన్న సిబ్బంది ఉన్నారు.

## పట్టభద్రులు నరేందర్ రెడ్డినే ఎమ్మెల్సీగా గెలిపించాలి

**సూర్య లింగంపేట్**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులను అభ్యర్థించారు.గురువారం లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శేఖర్,అంజయ్య, సురేందర్,సతీష్, అనురాజ్,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోనిగాంధారి మండలం గుర్జాల్ గ్రామానికి చెందిన సోప్పరి మాణిక్యం వయసు (40 ) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం. అతని వ్యవసాయ పొలంలో రెండు బోర్లు వేయగా నీరు పడకపోవడంతో, అలాగే దుబాయ్ కి వెళ్లి వచ్చినా గాని చేసిన అప్పులు తీరకపోవడంతో, మనవేదన గురి అయ్యి బుధవారం వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి, తూలుతూ వస్తుండగా అది గమనించిన అతను కొడుకులైన సంగమేశ్వర్ మరియు సందీప్ లు గమనించి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి, అక్కడి నుండి సికింద్రాబాద్లోని గాంధీ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందు గురువారం రాత్రి 10 గంటలకు చనిపోయినాడు. భార్య సొప్పరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది ఆయన తెలిపారు.

## చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య


**సూర్య మాక్లూర్**

చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని బొర్గం(కే) గ్రామానికీ చెందిన పెంజర్ల లాస్మయ్య(57) మూడు సంవత్సరాల నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ,ఆపరేషన్ చేసుకోగా మందులు వాడకంపై బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ముసలి కుంట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని కుమారుడు మహేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి

**- ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని పోచారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో మల్లికాం ్జన్ రెడ్డి తమ్ముడి కూతురు పూజిత వివాహ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ వివాహ వేడుకలు హైదరాబాదులోని కొంపల్లి చంద్రారెడ్డి గార్డెన్ లో నిర్వహించారు.ఈ వివాహ మహెూత్సవానికి, స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమము

**సూర్య రాజంపేట**



దోమకొండ మండలంలోని అంబారీపేట ప్రభుత్వ పాఠశాల లో తొమ్మిదవ మరియు పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 'జీవితంలో లక్ష్యాలు మరియు సవాళ్లు' అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ మరియు స్పీకర్ రమేష్ చైతన్య మాట్లాడారు. వారికి పరీక్షల్లో అనుసరించవలసినటువంటి వ్యూహాలను జ్ఞాపక శక్తిని పెంపొందించుకునే చిట్కాలు, ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి , నైతిక విలువలు మరియు జీవన నైపుణ్యాలు ఎలా పెంపొందించుకోవాలో ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు నేర్పించడం జరిగింది. ఎవరైనా డ్రగ్స్ వాడిన గాని లేదా వ్యసనానికి గురైన గాని వెంటనే పోలీసులను సంప్రదించాలని, దీనివల్ల వారికి కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణరావు, గోపి, జ్ఞానేశ్వర్ ఇంకా ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్

**సూర్య ఎల్లారెడ్డి**



గిరిజన గురుకుల బాలికల పాఠశాలను గురువారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు విద్యార్థినిలకు కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్ సావిత్రి సూచించారు అనంతరం పదవ తరగతి విద్యార్థినిలను గణితం కు సంబంధించిన కొన్ని ప్రశ్నలను అడిగి సంతృప్తి చెందారు 10వ తరగతి పరీక్షలకు అందరూ సంసిద్ధులు కావాలని ధైర్యంగా పరీక్షలు రాయాలని కోరారు బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని పలు సూచనలు చేశారు అనంతరం మధ్యా హ్న భోజనాన్ని విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు పాఠశాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మన్నె ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ మహేష్, ఎంఈఓ వెంకటేశం, తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు

## వృద్ధురాలు మృతి

**సూర్య కామారెడ్డి క్రైమ్**




కామారెడ్డి పట్టణంలోని స్థానిక రామారెడ్డి ప్రాంతంలో మద్యం మత్తులో వ్యక్తి కారు నో ఇష్టారాజ్యంగా నడిపిస్తూ అదుపుతప్పి నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలు ఎన్ని ఢీకొనడంతో వృద్ధురాలు మృతి చెందింది. పట్టణంలోని స్థానిక సుభాష్ టాకీస్ ప్రాంతంలో గురువారం రోజున కారు డ్రైవర్ ఉద్యమత్తులో వేగంగా వెళుతూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న గుర్తుతెలియని రుద్రాల నుండి కొన్నాడు దీంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది అది విరిగి కారుపై పడడంతో కారు ధ్వంసమైనట్లు స్థానికులు తెలిపారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని వృద్ధురాలి మృతదేహాన్ని జి జి హెచ్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.



## విద్యుత్ ప్రమాదాల నివారణకు పొలం బాట..

**సూర్య- నవీపేట్**

మండలంలో గల జన్నేపల్లి గ్రామంలో గురువారం పొలం బాటలో భాగంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తుగా చర్యలు తీసుకోవడం ద్వారా స్వాధ్యమైనంతవరకు విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని విద్యుత్ శాఖ డిఇ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ూ.. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోట ార్లకు కెపాసిటర్ లు బిగించుకుంటే కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ట్రాన్స్ఫార్మర్, ట్రాన్స్ఫార్మర్ లైన్ సర్వీస్ వైర్స్ వద్ద పాటించా ల్సిన జాగ్రత్తలు, కెపాసిటర్, కెపాసిటర్ అవశ్యకత మరియు విద్యుత్ ప్రమాదాలు, జాగ్రత్తల గురించి వివరించారు. రైతులు తడిచేతుల తో స్టార్టర్ బాక్సులు ముట్టుకోకూడదని, ఐరన్ స్టార్టర్ బాక్సులు బదులు ప్లాస్టిక్ స్టార్టలను వాడుకోవాలని వెల్లడించారు. ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే 1912 నెంబర్ కు కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, వీరేందర్ రావు, విద్యుత్ అధికారులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో యువకుడి వేధింపులు..

**- యువతి ఆత్మహత్యాయత్నం..**

**సూర్య- నవీపేట్:**

ప్రేమిస్తున్నానని ఓ యువకుడి వేధింపులతో వేగలేక ఓ యువతి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రంలో ప్రవేట్ ఉద్యో గం చేసుకునే కోస్లి గ్రామానికి చెందిన ఓ యువతీ జన్నేపల్లి గ్రామానికి చెందిన యువకుడుని ఇష్టపడి గత వారం రోజుల కింద పెళ్లి చేసుకోవడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు ఆ అమ్మాయిని నేను ప్రేమిస్తున్నానని, నువ్వు ఎందుకు పెళ్లి చేసుకున్నావు అని పెళ్లి చేసుకున్న యువకుడిని ఫోన్ లో బెదిరించడంతో తన సంసారం నాశనం చేశాడని మనస్థాపం చెందిన యువతి పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడి మండల కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని తెలిపారు. ఇట్టి విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై వినయ్ కుమార్ కేసు నమోదు చేసి ప్రేమ పేరుతో వేధించిన యువకుడిని రిమాండ్ కు తరలించినట్టు తెలిసింది.